REGD. No HNL 19 ESTD: 1930 11-5-1990 శుక్రవారం రు. 1.50 లు

# జమీన్ రైతు



సంపుటి: 61 సంచిక 19 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

## చెన్నారెడ్డిపై యుద్ధంలో నెల్లూరీయులే సైనికులు!

**రాజధాని రాజకీయాలు**
మా ప్రత్యేక విలేఖరి

"రాజకీయ ఋషివంటి సేవ" అంటూ కొందరు కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ లు, ముఖ్యంగా యువ కాంగ్రెస్ కిశోరాలు, ముఖ్యమంత్రి చెన్నారెడ్డిపై తోటికాంగ్రెస్ వారి విమర్శల్ని యాగల్ని వాలకిస్తుంటా వింజామరలు వీస్తున్నారు. ప్రతిపక్షం విమర్శల్ని ఎదుర్కోవడం అంటే అర్థం వుంది, కాని ఇంటిపోరు ఎలా తీరుతుంది? చెన్నారెడ్డికి గట్టిగా చెప్పేస్థితిలో రాజీవ్ గాంధీ లేరుగదా. అలాగని వున్న కొద్ది కాంగ్రెస్ రాష్ట్రాల్ని వదలుకోలేరు. ఈ పరిస్థితిలో చెన్నారెడ్డిపై విమర్శలు వర్షిత విమర్శలు నిత్యకృత్యంగా మారకతప్పదు. నెల్లూరుజిల్లాకు చెందినవారు నిరసన రాజకీయాల్లో ముందంజవేసి నాయకత్వంవహిస్తున్నారు. ఇదివరకు నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి చేసినపనుల్ని ఇప్పుడు మాదాల జానకిరాం స్వీకరించారు. మొదటి సారి ఎం. ఎల్. ఎ. అయిన జానకిరాం ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో పదిమందికీ తెలిసినవార్పుడు. ఈసారి అసెంబ్లీలో ఆయన పెద్దగా పాత్రవహించకపోయినా అసెంబ్లీ లాబీవర్గాలలో చెన్నారెడ్డి వ్యతిరేకపాత్రను తీవ్రస్థాయిలో చేపట్టాడు. కాంగ్రెసులో క్రమశిక్షణచర్య అనేది పిల్లల ఆటవంటిది గనుక, అటు విమర్శించే ఎం ఎల్.ఎ. లను గాని, ఇటు ఎం పి లనుగాని ఎవరూ ఏమీచేయరని అందరికీ తెలుసు. చెన్నారెడ్డి మంత్రి మండలిలోనే ఆయన్ను ఒకప్పుడు దుమ్మెత్తిపోసిన వారున్నారు. పదవులిస్తే మౌనందాల్చడమేగాక, పొగడ్తలు గిరుడుకు దిగారు. ఇప్పుడు విమర్శించేవారు సైతం పదవుల కోసమేనని ప్రజలకు తెలుసు. చెన్నారెడ్డి అందరికీ పదవులు ఇవ్వలేరు గదా, తమకు పదవులురాని కాంగ్రెసువారు విమర్శలు చేస్తూనేవుంటారు. ఇది కాంగ్రెస్ సంస్కృతి.

. . .

శ్రీ ఎన్. టి. రామారావు- డా. చెన్నారెడ్డి ముఖ్యమంత్రులుగా పోల్చిచూస్తే చాలా దగ్గరగా వున్నారు. ఇద్దరూ పదవిలోకి రాగానే నక్సలైట్లను పోగొడతామన్నారు, ప్రజాస్వామ్య పద్ధతిలోకి రావాలన్నారు. వారు హింసను వదలాలన్నారు. తరువాత తీవ్రంగా పోలీసు సంహార మేరకు నక్సలైట్ల అణచివేత ఆరంభించారు. తమకు పదవిలో ఎవరున్నా పాలనారీతి ఒక్కటేనని తేలిపోయింది. ఇప్పుడు కేంద్రంనుండి నక్సలైట్లను అణచడానికి ప్రత్యేక దళాన్ని కోరుతూ ఎన్. టి. రామారావు ఇలానే కోరారు. అందుకే ఉభయ ముఖ్యమంత్రులకూ ఎన్నో పోలికల సామ్యం వున్నదంటున్నాం.

నక్సలైట్లు ఏ నాడూ యీ ముఖ్యమంత్రుల్ని నమ్మలేదు. తమపై అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేస్తే నమ్మేవారేమో. అసని చేయడానికి పోలీస్ వ్యతిరేకం. ఒక్కొక్క నక్సలైట్ పైన కేసులుండగా వారికి స్వేచ్ఛ ఇచ్చినట్లుంటే

—తరువాత 10 వ పేజీలో

## దివిసీమ కాదు- దెయ్యాల సీమ!

దివిసీమ మరొకసారి దెయ్యాల సీమగా మారిపోయింది. పసిమి పైర్ల సింగారింపుతో, ప్రకృతి కన్యకోయగాల కనువిందుకు వేయికళ్ళుకూడా చాలవన్నంత సొగసుతో కళకళలాడే ఆ పచ్చని సీమపై సముద్రుడు వేయిపడగల కాలనాగుగామారి విషం క్రుమ్మరించాడు; కసుక్కున కాటేశాడు.

మే 9 వతేది రాత్రి తీరాన్ని తాకిన పెనుతుఫాను సృష్టించిన ప్రళయంలో దివిసీమలోని వందలాది దీవులు, గ్రామాలు జలదిగ్బంధనంలో చిక్కుకుపోయాయి. కృష్ణాపట్నం, మచిలీపట్నంనుండి విజయనగరందాక; కృష్ణ, కావలి సముద్రతీరంనుండి రేపల్లె, బాపట్లవరకు మృత్యుదేవత రూపం ధరించిన ప్రకృతి వికృతరూపం పట్టినలో, కరాళనృత్యపు విలయంలో ఎన్ని మానవప్రాణాలు బలిగి నుజ్జునుజ్జయిపోయాయో; ఎన్ని పెంపుడు పశువులు నిస్సహాయంగా అసువులు బాశాయో, ఎంతటి విలువైన ఆస్తిపాస్తులు ధ్వంసమైపోయాయో అంచనాకు అందటం

—తరువాత 10వ పేజీలో

# విద్యాభారతి

## పబ్లిక్ స్కూలు: విద్యానగర్, మూలాపేట దగ్గర

సెంట్రల్ స్కూల్స్: మూలపేట, లక్ష్మీపురం, బారకాసు, హౌసింగ్‌బోర్డుకాలనీ

ఈసంవత్సరం SSC పరీక్షలో మా విద్యార్థులు సాధించిన ఘనవిజయం

| | | | |
|---|---|---|---|
| హాజరయినవారు | 50 | ఫస్ట్‌క్లాను | 28 |
| ఉత్తీర్ణత | 96% | సెకండ్‌క్లాను | 8 |
| | | ఆర్డినరి | 12 |

- LKG నుండి 7వ తరగతివరకు CBSC సిలబస్
- 8 నుండి 10వ తరగతివరకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలు గలవు.
- 8వ తరగతి నుండి AP స్టేట్ గవర్నమెంట్ వారు నిర్వహించే కామన్ ఎగ్జామినేషన్స్ వ్రాయించబడును.
- సంగీతం, నృత్యం, యోగాసనం, క్విజ్ పోటీలు మొదలగువాటిలో ప్రత్యేక శిక్షణ.
- బాల బాలికలకు ప్రత్యేక హాస్టలు సదుపాయములు కలవు
- LKG, UKG తరగతులకు మాచే మాంటిస్సోరి పద్ధతులలో శిక్షణపొందిన ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ.

**LKG నుండి 10వ తరగతివరకు అడ్మిషన్లు 15-5-90 నుండి ప్రారంభమగును.**

అభినందనలు: మా సంస్థలో APRJC Coaching తీసుకుంటున్న కుమారి బి. ఇందిరకు SSC పరీక్షలో మన రాష్ట్రంలో IInd Rank పొందినందుకు మా ప్రత్యేక అభినందనలు తెలుపుకొంటున్నాము;

అడ్మిషన్ల వివరములకు మా మూలాపేట ఆఫీసునందుగాని, బ్రాంచి స్కూల్స్ నందుగాని **15-5-90** నుండి సంప్రదించవచ్చును.

**T. S. CHOWDARI**
చైర్మన్.

ఫస్ట్ క్లాసులో ఉత్తీర్ణులైన మా విద్యార్థులు



K. RAJASEKHAR R. No. 1005 401 | PRASANTHI R No. 1005 409 | M. CHANDA A R No. 1005 408 | Sd ABD LKALAM R No. 1005 449 | Sk APSARALI R No. 1005 450 | Ch ARAVINDABABU R No. 1005 451 | T B Gangadhar R No. 1005 452



d Javed Qurashi No. 1005 456 | M. Maheswar Reddy R No 1005 459 | Md. M HUSSAIN R No, 1005 461 | D. S. NITHIN R No. 1005 462 | M. RANGANTHAN R No. 1005 464 | P V N R. Rao R No. 1005 465 | M N Vijaya Kiran R No. 1005 467



B. RAMESH R No. 1005 468 | P. SATISH BABU R No. 1005 470 | P. VIKRAM R No. 1005 472 | K. SREEKANTH R No. 1005 473 | G. Sudheer Reddy R No. 1005 474 | M. Venkateswarlu R No. 1005 480 | K. SIVAPRASAD R N. 1005 479



ayanamma 1005 4 3 | KAVITHA R No. 1006 468 | Md. Tameena Ansari R No. 1005 486 | B Mohan Reddy R No. 1005 491 | K. LakshmiPrasanna R No. 1005 493 | J. GIRISH YADAV R No. 1005 666 | Satyajit Kumar R Ko. 1005 489

# జమీన్‌రైతు

## జల ప్రళయం

కృష్ణ, గుంటూరు జిల్లాలను మరొకసారి జలవిలయం ముంచెత్తింది; తుఫాను ప్రళయం కబళించింది. సిరిసంపదలతో, ధన ధాన్యాదులతో తులతూగే పల్లెసీమలు మరుభూమిగా మారిపోయాయి. మానవజాతి పచ్చగావుండే చూడలేక పగబట్టి, పిచ్చిపట్టి, పంతం బూని దెబ్బమీదదెబ్బ కొడ్తున్నట్టుంది ప్రకృతి.

1977 లో దివిసీమను దిక్కులేని కపాలసీమగా మార్చిన పెనుతుఫాను, ప్రళయకాలపు ప్పెనదే మహాభయంకరమైనదని,చరిత్రలో సాదృశ్యమున్నది లేదని అనుకున్నాము. కాని, పుష్కరం తర్వాత మరొకసారి అదే దివిసీమను ముంచెత్తిన ఈ జలప్రళయం మొదటి దాన్ని మించిపోయింది. ఆనాడు సముద్రుడు ఇరవై అడుగుల ఎత్తుకు ఎగిసి తనవిషహస్తానికి అందినంతమేరా దిగ్రమింగితే; ఈసారి అదేసముద్రుడు ముప్ఫయ్యైదు అడుగులు ఎగిసిపడి సహస్రహస్తాలు ముందుకుచాచి 18 కిలోమీటర్లమేరా, కన్పించిన భూభాగాన్నంతా ముంపుకుగురిచేశాడు. ఆ జలవిలయపు విధ్వంసానికి ఆ రెండుజిల్లాలు ఎంతగా విచలితమూ, విషణ్ణమూ అయివుంటాయో తలచుకుంటేనే గుండె చీకవుతున్నది.

తుఫాను తీరందాటి మూడురోజులు గడిచినా, ఈనాటికీ దివిసీమలోని పందలాది గ్రామాలు, దీవులదుర్గతి ఎట్లున్నదో తెలియడం లేదు. వారి దీనావస్థను ఆకాశంనుంచి తొంగిచూచే సాహసాళం కూడా దొరకడంలేదు. ప్రకృతి అంత క్రూరంగా వ్యవహరించగలదని, ఘోరంగా పగతీర్చుకుంటుందని ఎవరూ వూహించలేదు.

జలదిగ్బంధనంతోవున్న ఆ గ్రామాలకు బయటిప్రపంచంతో సంబంధం ఏర్పడినప్పుడుకాని, అ కావుల్లోని ఘోర, దారుణ, భయానక, బీభత్స దుర్ఘటనలు మనకు తెలియవు. సూచాయగా తెలుస్తున్న వివరాలనుబట్టి, గ్రామాలకుగ్రామాలే స్మశానాలుగా మారిపోయాయని, పీనుగులగుట్టలు శవసంస్కారానికి కూడా నోచుకోక పడివున్నాయని చెప్తున్నారు. మరీ విషాదకరమైన విషయం- తుఫానునుంచి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన షెల్టర్లు పెనుతుఫాను ప్రళయానికి పేకమేడల వలె కూలిపోయి, పందలాది ప్రాణాలను బలిగొన్నాయన్న వార్తలు వెలువడుతున్నాయి. అది ఘోరాతిఘోరమైన విషయం. తుఫానుకు తట్టుకోలేనంత అశక్తుగా ఆ షెల్టర్లను నిర్మించిన కంట్రాక్టర్లను, సంబంధిత అధికారులను సంఘబహిష్కారం చేయాలి; విపత్తుతో ముడి పడిన నిర్మాణ కార్యక్రమాల విషయంలో ఇకనుంచైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం అవసరం.

ఇంకొకప్రక్క వేలు, లక్షం ఎకరాలలో పైరు, పంటలు ధ్వంసమైపోయాయి. అపారమైన పశుసంపద నశించిపోయింది.

ఒక్క పుష్కరకాలంలో రెండు జలవిలయాలకు గురికావడం ఆ జిల్లా ప్రజలు చేసుకున్న దురదృష్టంతప్ప వేరుకాదు. ఆప్తులను, ఆత్మీయులను దూరంచేసి, వున్నదంతా సర్వనాశనంచేసి, తమను అనాథలుగామిగిల్చిన1977నాటి ఉప్పెనవిషాదస్మృతులను మర్చిపోకముందే, అంతకు రెట్టింపు గాయాన్ని మిగిల్చిపోయింది ఈ తుఫాను. ఈ ప్రకృతిఘాతంనుంచి కోలుకోవడం మానవమాత్రుడికి సాధ్యంకాదు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వార్త విన్నతోడనే అర్తుం సేవకు పూనుకున్నాయి. ప్రధానమంత్రి వి. పి. సింగ్, మాజీప్రధాని రాజీవ్‌గాంధీ వస్తున్నారు. చెన్నారెడ్డిగారు రాష్ట్రప్రభుత్వమంతటినీ సమాయత్తంచేశారు. డబ్బుకు వెనుకాడేదిలేదని ప్రకటించారు. చేయగల్గినదంతా చేస్తామని మాటఇచ్చారు. అయితే వారు చేయగల్గినసాయం కొంతవరకే! దీన్ని జాతీయ విపత్తుగా భావించి మొత్తం దేశప్రజలు మానవతా దృక్పథంతో ఆ జిల్లా ప్రజలకు చేయూతనందించాలి అది మానవధర్మం.

కాని, ఎవరెంత సహాయమందించినా, అది బాధితులకుజరిగిన ఆస్తినష్టంనుంచి ఉపశమనం కల్గిస్తుందితప్ప- కన్నవారిని, కట్టుకున్న వారిని, కనిపెంచినవారిని దూరంచేసుకున్నవారి బాధాతప్త హృదయాల శోకాగ్నిని చల్లార్చలేవు. వారి బ్రతుకులలో ఆవరించే చీకటిని ఏ సానుభూతివాక్యమూ పారద్రోలలేదు. ఏళ్ళతరబడి కష్టించి, తమ స్వేదంతో, శ్రమతో నిర్మించుకున్న సంపదలను తిరిగి తెచ్చివ్వలేవు. కేవలం ధన, వస్తు సహాయం కాకుండా, బాధితులందరూ, మరీ ముఖ్యంగా ... తమ కాళ్ళమీద తాము నిలబడేవరకూ ఆదరించి, ఆసరా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు చేసే సాయంకంటే, తోటి ...

---

# జమీన్‌రైతు

10-6-1940

16 పేజీలు అణా

## 50 ఏళ్ళ క్రితం ఈ వారం

### నెల్లూరు ముచ్చట్లు

#### సంస్కృత కళాశాల

అప్పుడప్పుడు మా మూలపేట సంస్కృత కళాశాలలో బ్రాహ్మణ, అబ్రాహ్మణ అనే వివాదములు చెలరేగుతూ వుండేవి. విచారకరం. విచారకరమేకాదు ప్రమాదకరంగూడా. కళాశాలలో యింతవరకు సాహిత్యాధ్యాపకులుగా వుండిన గోవిందాచార్యులవారిని వయోవృద్ధులని నిలిపేశారు. ఆ స్థానానికి అదే కళాశాలలో చదివి రాష్ట్రంలోనే ప్రథములుగా ఉత్తీర్ణులైన 'సాహిత్య విద్వాన్'పరీక్షలో మొదటిస్థాయిలో ఉత్తీర్ణులైన ... రెడ్డిగారు దరఖాస్తు పెట్టారు. ఈ స్థానానికి యింతకు అర్హులైన గోవిందాచార్యుల వారి కుమారుడు దరఖాస్తు పెట్టారు. కాని వచ్చిన చిక్కేమంటే యిద్దరూ బ్రాహ్మణేతరుడ్ని అధ్యాపకుడుగా నియమించడం, అబ్రాహ్మణ ... బ్రాహ్మణ కుర్రలు చదవడమా, అనేదే వారికి చిక్కు ప్రశ్న.

ఓ కళాశాలగారూ! నీ బ్రతుకు నమ్మను నిర్మించిన కోదండరామిరెడ్డి అనే బ్రాహ్మణేతరుడు, అతని ఆస్తిపాసులు నీకు సమర్పించి దరిద్రులైనారు. కాని ఎంతోమంది బ్రాహ్మణేతరులు నిన్ను పోషిస్తున్నారు! అలాంటప్పుడు బ్రాహ్మణేతర సాహిత్యానికి విద్వాన్ పండితునికోసం స్థానం ఇవ్వకుండా పెద్ద బుద్ధి గింటూవంటి అవమానం ... నీ కళాశాల, చార్యులవారి స్వార్థం పక్షపాతాలతో చిరస్థాయిగానున్న ఒక ప్రాచీన వాఙ్మయ సంస్థకు నిప్పుపెట్టడం ధర్మం గాదు.

ఆలోచించండి. మళ్లీ ఆలోచించండి. తీవ్రంగా ఆలోచించండి.

—విమర్శకుడు

### కోటారెడ్డి పెండ్లి

పొట్లపూడిలో ఇరువూరు కోటారెడ్డి అనే 80 సం॥ కురువృద్ధుడు 14 సం॥లు నిండని ఒక బాలికను నేడు పెండ్లిగట్టాడని విచిత్రవార్త. ఇలాంటి దురాచారాన్ని మాన్పలేని బుద్ధి లేని సంఘం ఇంకా బ్రతికున్నాదట. ఓరెడ్డి జనసంఘమా! ఎక్కడ శర్మాన్న సివ్వ యిలాంటి ఘోర దురన్యాయాలు జరుగుతుంటేచూస్తూ, కోటారెడ్డికి నేను మిత్రుడ్నైనాని నా కింగాదు.

---

# పోస్టల్ ఉద్యోగుల సోమరితనానికి గ్రామస్తులకు మూడురోజుల కొకసారి జాబులా?

కావలితాలూకా లక్ష్మీపురానికి ఇదివరకు ప్రతిరోజూ జాబులువచ్చేవి. ఇప్పుడు వారానికి రెండుసార్లు మాత్రమే బట్వాడా చేస్తున్నారు. ఈ అనవసర జాప్యానికి ఉద్యోగుల బద్ధకమే కారణమని తెలిసి కడుపు మండుతున్నది. నెల్లూరునుంచి ఆర్.టి.సి బస్సులద్వారా కావలికి అక్కడి నుంచి గ్రామాలకు జాబులు పంపుతారు. కానీ నెల్లూరు పోస్టల్ ఉద్యోగులు సమయానికి సంచులనుచేర్చటంలేదట. ఫలితంగా కావలి సబ్ ఆఫీసు నుంచి ప్రతిదినం గ్రామాలకు ఖాళీసంచులు పంపుతున్నారు. ఉద్యోగులు సకాలానికి సంచులు బస్సులో పెడితే ప్రతిరోజూ గ్రామాలకు తపాలు చేరుతుంది. వారిసోమరితనంవల్ల పల్లెగ్రామాల ప్రజలు మూడు రోజులకొకసారి జాబులు అందుకోవలసివస్తున్నది

ఇది క్షమించరాని నేరం. వేలకువేలు జీతాలుతీసుకొనే ఉద్యోగులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయంకాదా? సమయానికి బస్టాండుకు పోలేని, సార్టింగ్ చేయలేని ఉద్యోగుల సోమరితనంవల్ల వేలాదిమంది గ్రామస్తులు బాధపడాలా? ఉన్నతాధికారులైనా జోక్యంచేసుకొని ఈ అన్యాయం సరిదిద్దకూడదా!

లక్ష్మీపురం —టి. ఎస్. ఎల్.

## ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా పెట్టవద్దు!

నెల్లూరుజిల్లా పరిషత్‌లో దాదాపు 800 స్పెషల్ టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. అర్ధం పర్ధంలేని సాకులు చెప్తూ అధికారులు వాటిని భర్తీ చేయకుండా జాప్యం చేస్తున్నారు. జిల్లాలో ఆ ఉద్యోగులకు అర్హులైన అభ్యర్థులు వేల సంఖ్యలో వున్నారు. జీవోప్రకారం ఉద్యోగస్తులను నియమించే బడ్జెట్ కూడా వుందని తెలుస్తున్నది. ఉపాధ్యాయులులేనందువల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. సానుభూతితో చైర్మన్ శ్రీ బేగా నారసింహారెడ్డిగారు జోక్యంచేసుకొని ఈ ఖాళీలను వెంటనే పూరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

నెల్లూరు —పెద్దనూరు రవీంద్రరెడ్డి
అధ్యక్షుడు,
ఆం. ప్ర. ఉపాధ్యాయ సంఘం

పంతి ...

---

స్వరూపానందను అరెస్టు చేయడం అన్యాయం. వారుచేసిన శిలాన్యాస పూజలు ధర్మమునకేగాని, ఇతర మతస్తులను నొప్పించుటకుకాదు. హిందువులు ఏనాడూ ఎవరినీ దండించలేదు, ఏ ధర్మమునూ తూలనాడలేదు. ధర్మపరీక్షలో నిమగ్నులైవున్న శంకరాచార్యులు వివాదాన్ని మతసామరస్యంగా పరిష్కరించాలి. అరెస్టు సి...

# జమీన్‌రైతు

...అవమానకరమైన దారుణమైన విషయం. తమవారిని రెచ్చగొట్టేట్లు ప్రసంగాలు చేసే ఇతర మతపెద్దలను అరెస్టుచేస్తే ఊరుకుంటారా? అదే శంకరాచార్యులవారిని అరెస్టుచేస్తే ఎవరూ నోరుమెదపరం లేదేమి? ఒక మతపీఠాధిపతిని అవమానించడమంటే ప్రజలను చిన్నబుచ్చడం కాదా?

నెల్లూరు —గునుపాటి వేణుగోపాల్.

## ఇళ్ళమధ్య స్కూటర్ రిపేర్ షెడ్ల గోల

నెల్లూరుటౌనులోని లక్ష్మీపురం సెంటరులో ఈ మధ్య ఒక స్కూటర్ రిపేర్ షాప్ పెట్టారు. దుమ్ము, ధూళి, మధ్యలో వేగంగా రిపేరుకోసం వచ్చిన స్కూటర్లను చలవంలాతించడమేకాక, ఆ షెడ్ దగ్గర ఎప్పుడూ ఒక రౌడీమూక చేరి దారినపోయే ఆడవారిని వేధిస్తున్నారు. పోలీసులకు ఎన్నిసార్లు చెప్పినా చర్య తీసుకోవడంలేదు. ఈ వేధింపులతో, కర్ణకఠోర శబ్దంతో అక్కడి కాపురాలు చేసే వారు పడే మానసిక యాతన వర్ణించరానిది. కనీసం డి ఎస్ పి వంటి అధికారులైనా జోక్యం చేసుకొని ఈ షాపును ఇక్కడనుంచి తరలించాలి.

—ఒక పౌరుడు

*

# వెంట్రుకవాసిలో తప్పిన తుఫాను ప్రమాదం!

ప్రకృతి ఈ సారి నెల్లూరుపై దయ చూపింది. వాతావరణ ప్రకోపానికి ప్రళయం ఏర్పడబోతుందనుకున్న నెల్లూరుజిల్లా నిరపాయకరంగా బయటపడింది. మూడు రోజులపాటు జిల్లాను ముట్టడి చేసినవాళ్లో భయాందోళనలు ప్రారంభింపజేసి, తీరం మొత్తం సర్వనాశనమైపోతుందన్నంతపనిచేసి, అలజడిసమయంలో మనను మాయ్యకాని, నెల్లూరుకు దూరంగా జరిగిపోయిందితుఫాను.

4 తేదీ సాయంత్రం వరకు ఎండలు మితిమీరంగా కాసాయి. గ్రీష్మతాపాన్ని తీవ్రంగానే అనుభవించింది జిల్లా. ఆరాత్రి 11 గంటలప్పుడు నెల్లూరుకు సింహపురికి మధ్యలో, ఇండియా శ్రీలంకకు సమాంతరంగా సముద్రాంతర్భాగంలో ఏర్పడింది వాయుగుండం. పుట్టుకలో అది వర్షపుకు నోచుకోనంత చిన్నది. కాని, ఆ రాత్రి తెల్లవారేసరికి అది తీవ్రతరమై పోయింది. అక్కడినుంచి మరియ మరి యమా అల్పాయుగుండం, ప్రళయ కాల మృత్యు వికారరూపం ధరిస్తూవచ్చింది. 6 తేదీ సాయంత్రానికి వాయుగుండం తుఫానుగా మారిందన్నారు. 6 తేదీ రాత్రి యానికి పెనుతుఫానుగా రూపుదిద్దుకుంది అన్నారు. 6 తేదీ మధ్యాహ్నానికి పూర్తిగా తుఫానుగా రూపాంతరం చెందింది. ఒకదశలో వాయుగుండం మధ్యలోని కన్నుగా పిలవబడే కేంద్రప్రదేశపు వ్యాసం వంద కిలోమీటర్లకు పెరిగింది. ఆ కన్ను చుట్టూ ఆ 'కన్ను'ను పరిభ్రమించిన, ప్రస్ఫుటంగా మరో వలయం ఏర్పడింది. ఆ సమయానికి ఆ వాయుగుండం చుట్టూ ప్రచండంగా వీస్తున్న గాలివేగం 260 కిలోమీటర్ల పైమాటేనట.

వాయుగుండం హఠాత్తుగా రూపొందినదని చెప్పిన తర్వాత, దాని కదలిక వేగం క్షీణించిపోయింది. 6 తేదీ ఉదయం నుంచి 7 తేదీ అర్ధరాత్రి వరకు నాగపట్నం, కడలూరుల ప్రాంతంలోనే వుండిపోయింది. అప్పటివరకు, తుఫాను పశ్చిమదిశగా మద్రాసు నగరంపైనే వుంటుందని భావించారు. కానీ అది మెల్లగా జరిగి, జరిగి 8 తేదీ మధ్యాహ్నం నెల్లూరుకు సమీపంలోకి వచ్చింది. అంతేకాకుండా, నెల్లూరు జిల్లా మునిగిపోవడం ఖాయమనే అనుకున్నారు. రేడియో, టి.వి.లు కూడా గర్జనపెట్టాయి. ప్రళయకాల రుద్రుడా మారుతూ తీరంపైకి వస్తూ, వుండపోతగా వర్షం కురిపిస్తూ ఒకరోజంతా అది సముద్రంలో నిలబడిపోయింది. తీరానికి రావడానికి మాత్రం తటపటాయించింది. 9 తేదీ ఉదయానికి ఆ మృత్యుదాహం మనసు మారిపోయింది. కనుమూసి తెరిచేలోగా పడమటిపక్కనే పోలిమేరలకు తరలిపోయి, ఆ సాయంత్రం 7 గంటలకు తన సీమను మరోకసారి దాటు సీమగా మారుస్తూ కృష్ణావది ముఖద్వారంపైనుగా సముద్రం వదలి నేలపైకి పాదం మోపింది.

7, 8 తేదీలలో తుఫాను నెల్లూరును ముట్టడించడం ఖాయమనే అనుకున్నారు. ఈ రెండురోజులపాటు కురిసిన వర్షం, వీచినగాలిచూస్తే - పదకొండేళ్ళ క్రితం, 1979

—తరువాయి 9 వ పేజీలో

**అరటితోటలు సర్వనాశనం!**
**చేలలోని కుప్పలు నీళ్లపాలైనాయి!**
**ప్రాణనష్టం లేదు-**
**పూరిళ్లు ధ్వంసం!**

# ఇడిమేపల్లి చావులకు పోలీసుల తొందరపాటే కారణమా?

వెంకటాచలం మండలం ఇడిమేపల్లి మజరా వడ్డిపాలెంలో వ్యక్తులస్తున్నమధ్య రాజుకున్న కక్షలనిప్పు మూడు నిండు ప్రాణాలను ఆహుతిచేసింది. రాజకీయ వాదం ప్రోత్సాహం, పోలీసుల తొందరపాటుతో ఆ గ్రామం శ్మశానంగామారింది.

ఈదగాలి ప్రక్కనున్న ఈ కుగ్రామంలో వడ్డెసంస్కృతి పైచేయి. పంచాయతీ సర్పంచకూడా వారిలోనివాడే! ఆ ఎన్నికవరకు గ్రామంలో పెద్దతగాదాలులేవు. స్వల్పవిషయాలపై వివాదాలున్నా స్థానికంగానే పరిష్కరించుకునేవారు. పంచాయితీ ఎన్నికలలో వడ్డెపాలెం స్పష్టంగా రెండువర్గాలుగా చీలిపోయింది. కొట్లాటలు కేసులు మామూలైపోయాయి. గ్రామంలో పెత్తనంకోసం కొందరు ఇతర రైతులు పిరిని రెచ్చగొట్టినట్లున్నారు. చెరువులోని చేపలు ఒకవర్గంవారే పట్టుకోవడం అవతలివారికి కన్నుగుట్టే కారణమైంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీఎన్నికలు రావడంతో ఇరుపక్షాలకూ వెనుకనుంచి ధైర్యంచెప్పే నాయకులు దొరికారు. దానితో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం, కాల్పులకు వడిగట్టడం సర్వసాధారణంగా మారింది. గ్రామంలోని ఉద్రిక్తత ఫలితంగా వ్యవసాయపు పనులు స్తంభించిపోయాయి. వరికోతలు కోసి కుప్పలువేశారుకాని, వాటిని నూర్చుకొనేందుకు ఎవ్వరికీ అలివికాలేదు.

రామనారాయణరెడ్డి భరోసా అట. రెండు పక్షాలలోనూ కేసులున్నాయి. ఎంతవరకు నిజమోకాని, సర్పంచ్ వ్యతిరేక వర్గీయులకు సంబంధించిన ఆగవారిని సైతం రూరల్ స్టేషన్‌లో నిర్బంధించారట- ముద్దాయిలు ఎక్కడున్నారో చెప్పమని! ఈ కేసులు, పరారీలు, అరెస్టుల పర్వం వారం పదిరోజులు జరిగింది.

6 తేదీ రాత్రి పోలీసుల రక్షణలో సర్పంచ్ వర్గీయులు గ్రామంలోకి వచ్చారు. ఆ తెల్లవారి పెద్ద ఘర్షణ కాల్పులు జరిగాయి. ఈ దుర్ఘటనపై రెండు వర్గాలవారూ రెండు కథలు విన్పిస్తున్నారు.

సర్పంచ్ అనుకూలురు, పోలీసులు కలిపి చెప్పేకథ- సర్పంచ్ వ్యతిరేక వర్గీయులు, పలుకేసుల్లో నిందితులుగావుండి, దొరక్కుండా తప్పించుకొని తిరుగుతున్నారని; 6 తేదీ రాత్రి వారు పొలాల్లో వున్నారనే ఆచూకీ తెలియడంతో రెండు దళాలుగా పోలీసులు వెళ్ళి వారిని చుట్టుముట్టారని; వారు తిరగబడి పోలీసులపై దాడిచేసి, ఒక కానిస్టేబుల్‌ను కొడవలితో నరకబోవడంతో ఎస్.ఐ. గాలిలోకి కాల్పులు జరిపారని; అప్పటికీ వారు మాట వినకపోవడంతో కాల్పులు జరిపారని; ఫలితంగా- దల్లా రాజయ్య, దల్లా దయాకర్, దల్లా వెంగయ్య అనేవారు మరణించారని, ఈ ఘర్షణలో సిఐతోసహా పలువురు పోలీసులు గాయపడ్డారని పోలీసులు చెప్తున్నారు.

మృతులవర్గంవారు దీన్ని కట్టుకథగా కొట్టిపారేస్తున్నారు. పోలీసులు రాజకీయ ఒత్తిడితో తమను అన్యాయంగా చంపారన్నది వారివాదం, ఆదివారం (6 తేదీ) రాత్రి గ్రామంలోని ఒకరైతు పోలీసులను, తమవర్గంలోవుండి పరారైన ముద్దాయిలను

—తరువాయి 9 వ పేజీలో

### ❖ జిల్లావార్తలు ❖

ఎమ్మెల్యే శ్రీ సి.వి. శేషారెడ్డి జోక్యంతో గ్రామంలో పోలీసు బందోబస్తు పెట్టారు. అయినా కుప్పలకు కూలీలు దొరకలేదట. ఈలోగా ఉద్రిక్తతలు పెరగడంతో, సర్పంచ్ వర్గంలోని ముఖ్యులు గ్రామం వదలి నెల్లూరుకు వచ్చేశారట. అతడికి ఎమ్మెల్యే మద్దతువుంది. అతడి వ్యతిరేక వర్గీయులు పోలీసు కేసులకు భయపడి ఊరొదిలి వెళ్ళిపోయారట. వారికి ఆనం

# నెల్లూరు ముచ్చట్లు

విహంగ వీక్షకుడు

## అనివార్యమైన అలస్యం

సోమవారంనుంచి తుఫాను వాతావరణం నెల్లూరు కలెక్టరేట్ ఆఫీసులో, చిత్తం లెక్కల్లో వుండినాయి; పైగా కరెంటు లేదు; ప్రతిక వెలువడటంలో అలస్యం అనివార్యమైంది. పాఠకులు, ప్రకటనకర్తలూ గ్రహించి సహకరించగల అనివార్యానికి మన్నించ మనవి.

## సుధాకరరావు రావడంలేదు

జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ జె.పి. సుధాకరరావు 14 తేది నెల్లూరు రావలసి వుండింది; తుఫాను కారణంగా పర్యటన రద్దుచేసుకున్నారు.

## గాలి స్పీడెంత?

నెల్లూరులో వీచిన తుఫాను గాలి వేగమెంతో ఖచ్చితంగా తెలియడంలేదు నెల్లూరు అబ్జర్వేటరీలో గాలిస్పీడు కొలిచే పరికరాలు లేవు. ఒక్క శ్రీ హరికోట రాకెట్ కేంద్రంలో మాత్రమే ఆ వసతి వున్నట్టుంది 8 తేది కలెక్టరేట్‌కు అందిన సమాచారం ప్రకారం 60 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినట్లు తెలుస్తూంది. ఆ మరునాడు ఇంకా వేగమెక్కువైన ట్లుంది అయితే సముద్ర తీరంలో మనిషి నిలబడటం సాధ్యంకాలేదు: 60, 70 కిలోమీటర్ల స్పీడుకే అంత భయంకరంగా కన్పిస్తే, 200 కిలోమీటర్ల వేగాన్ని చవి చూసిన కృష్ణాజిల్లావాసులు ఇంకెంత భీకర పరిస్థితి ఎదుర్కొన్నారోమరి!

గాలివేగం తక్కువగావడంవల్లే, కుండపోతగా వానకురిసినా పూరిళ్ళతో సహా, అన్నీ భద్రంగా వుండినాయి. లేకుంటే సర్వనాశనం తప్పేదికాదు.

## దివి సీమకు నెల్లూరు సహాయ బృందాలు

కృష్ణ గుంటూరు జిల్లాలలో తుఫాను బాధితులకు సహాయమందించడం కోసం నెల్లూరునుంచి పెద్ద బృందమే బయలుదేరి వెళ్ళింది కలెక్టర్ శ్రీ కె. రాజా, గూడూరు సబ్‌కలెక్టర్ శ్రీ సతీష్‌చంద్ర, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ సూర్యారావు, మండి వున్నతాధికారులతో సహా 300 మంది తరలివెళ్ళారు.

ఈ బృందాల ఏర్పాటులో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. మరంగా పోయి అక్కడివారి బాధ్యతకు అడ్డంపడినట్లు వుండకుండా, తమంతట తాముగా సహాయ కార్యక్రమాలు చేసుకోదగినట్లు తయారుచేశారు ఈ బృందాలను.

డాక్టర్లదిఒకబృందం. ఇద్దరేసిడాక్టర్లు, సిబ్బంది. అత్యవసర మందులు, ఒక్కొక్క జీపు వుంటుంది అటువంటివి ఐదు జీపులలో పదిమంది డాక్టర్లు బయల్దేరారు.

డి.ఎస్.ఒ. ఆధ్వర్యంలో నాలుగులారీలనిండా కట్టెలు, వంటసామగ్రి, ఐదుగురు వంటవాళ్ళు వెళ్ళారు. అవసరమైన దగ్గర వీళ్ళే వంటచేసి అన్నం పొట్లాలు పంచిపెడ్తారు. ఒక స్మశాన వాహన శకటం, వాటర్ ట్యాంకర్, పీనుగ దహనం చేయడానికి అవసరమైన సామగ్రితో మునిసిపల్ సిబ్బంది ది ఒక బృందం. మందులు, గింజలతో కూడిన వెటర్నరీ డాక్టర్ల బృందం ఇంకొకటి

వీరతోా నష్టం అంచనాలకు ఎస్టిమేషన్ టీమ్‌లు, పల్లె పంపకానికి కిస్తీ బ్యాంకు టీంలుకూడా వీటిలో వున్నాయి. వీరందరికీ కలిసి 4 లారీలు, 4 బస్‌లు, 25 జీపులు, ఒకటి రెండు కార్లు ఇచ్చారు. బాగితాలు గుండుసూదులతోసహా అవసరమైన వస్తువులన్నీ నెల్లూరునుంచే తీసుకవెళ్ళారు

## వర్షం

తుఫాను సందర్భంలో నెల్లూరుజిల్లాలో 7 తేదినుండి 10 తేదివరకు వివిధ ప్రాంతాలలో వర్షపాతం:

| | | |
|---|---|---|
| ఇందుకూరుపేట | 225.9 | మి. మీ. |
| సూళ్ళూరుపేట | 221.4 | ,, |
| నెల్లూరు | 209.4 | ,, |
| కోవూరు | 191.2 | ,, |
| నాయుడుపేట | 189 | ,, |
| వెంకటగిరి | 167.2 | ,, |
| పొదలకూరు | 94.8 | ,, |
| రాపూరు | 69.6 | ,, |
| గూడూరు | 68.4 | ,, |
| వింజమూరు | 62.4 | ,, |
| కావలి | 87.0 | ,, |
| ఆత్మకూరు | 28.0 | ,, |
| ఉదయగిరి | 11.4 | ,, |

## మాగుంట సోదరుల విరాళం

కృష్ణాజిల్లా తుఫాను బాధితులకు మాగుంటసోదరులు 25 వేల విరాళం ప్రకటించారు. వారి తరఫున, కళ్యాణి ఫిలింస్ ఎగ్జిక్యూటివ్ శ్రీ పి. ప్రసన్నకుమార రెడ్డి నెల్లూరు కలెక్టర్ శ్రీ కె. రాజాకు చెక్కు అందజేశారు. ఆయన దాన్నికృష్ణ జిల్లాకలెక్టర్‌కు చేరుస్తారు

మాగుంట సోదరుల స్థాయికి ఇది చాలా చిన్న విరాళం; అయినా మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌గా ఇచ్చి, తాలిమి తర్వాత పరాలు

—రెండవ రెవ పేజీలో

## ఆహ్వానము

పవిత్రాత్మస్వరూపులారా!

శ్రీ శుభకరమైన శ్రీ శుక్ల నామ సంవత్సర 1990 మే 22, 23, 24 తేదీల శ్రీ గురుదేవుల శ్రీమతి పెళ్ళకూరు అనసూయమ్మగారి కళ్యాణమండపం, పప్పులవీధి, నెల్లూరులో శ్రీ సిద్ధేశ్వర పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ త్రివిక్రమ రామానందభారతీ స్వాముల వారి ఆధ్వర్యంలో, శ్రీశ్రీశ్రీ ఆచార్య వరదానంద స్వాముల వారి ఆశీస్సులతో, శ్రీ శక్తి ప్రవేశ్ వారి ఆధ్వర్యంలో జరుపబడు కార్యక్రమములో భక్తులందరూ ఈ పుణ్య పవిత్రమైన మహాయజ్ఞములో పాల్గొని, దైవానుగ్రహానికి పాత్రులుకాగలరని ప్రార్థిస్తున్నాము.

ఉదయం 8 గం॥ నుండి 12 గం॥ వరకు యజ్ఞ కార్యక్రమము

సాయంత్రం 6 గం॥ నుండి 8 గం॥ వరకు మహాత్ముల ఉపన్యాసాలు

ఇట్లు,

పెళ్ళకూరు రామచంద్రారెడ్డి

## శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తులు, మా శ్రేయోభిలాషి

**శ్రీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డిగారు**

(సర్పంచ్ - వరుగుపాడు పంచాయతీ, అధ్యక్షులు - జిల్లా కిసాన్ కాంగ్రెస్)

ఆకస్మికంగా మాకు దూరమైనారు.

వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ - వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

మోడెం కోటారెడ్డి — ఇండియన్ ఆయిల్ డీలర్ - వరుగుపాడు

రామిరెడ్డి గజేంద్రరెడ్డి — జిల్లా కిసాన్ కాంగ్రెస్ సభ్యుడు





## చెల్లదు

ఇందుమూలముగ కోవూరు కాపురస్తులు పోలిరెడ్డి చినసుబ్బయ్యగారి కుమారుడు అయిన పోలిరెడ్డి ఆదిశేషయ్య యావన్మందికి తెలుపుట యేమనగా నా పిత్రార్జితము అయిన కోవూరు పంచాయితీ 2 వార్డులోని 4 అంకణముల స్థలం నా స్వాధీనాను భవములోనున్నది. దానిపైనాకు మాత్రమే హక్కు. సుభవము కలదు. అదేవిధంగా నా పెదనాయన పోలిరెడ్డి కొండయ్యగారి కుమారుడు ముద్దుకృష్ణయ్యగారు తన స్థలంతోపాటు నా స్థలమును కూడా అమ్మజూపుతున్నట్లు తెలియుచున్నది. అట్లు అమ్ముటకుగాని ఇతర విధములైన పరాధీనము చేయుటకుగాని ఎవ్వరికీ హక్కులేదు. అట్లుచేసిన నన్ను, నా తల్లిని, లేక సదరు స్థలమునుగాని బద్దగి దవు అందుకువారే బాధ్యులగుదురు. అందుమీద మేము తీసుకొనబోవు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

హద్దులు:- తూర్పు, దక్షిణం, పడమర పోలిరెడ్డి ముద్దుకృష్ణయ్యగారి స్థలం. ఉత్తరం నా స్థలం నా వంటగది, బాత్‌రూమ్, లెట్రిన్.

ఇట్లు

పి. శేషమ్మ, పి. ఆదిశేషయ్య

## ప్రకటన

నెల్లూరు బిట్ 1 లోని సర్వే 1943 రు ప్లాటు నెం 14 రు లోని 115 అంకణముల ఖాళీస్థలమును బొల్లినేని శీనయ్యనాయుడుగారు విక్రయ లెటరుద్వారా నాకు విక్రయించి నాకు స్వాధీనపరచి యున్నారు. 15-5-90 తేదిలోగా నాకుగాని నేను కోరిన వారిపేరనగాని వారు రిజిష్టరు చేయవలసి వున్నది. కాని అటుతర్వాత సదరు శీనయ్యనాయుడుగారు సదరు స్థలమునకు సంబంధించి జె సి పెంచలయ్యకు, వమ్మరికి, వారికుమారులకు విక్రయ అగ్రిమెంటు వ్రాయించి యిచ్చినట్లు తెలియుచున్నది సదరు శీనయ్యనాయుడుగారు సదరు స్థలమును పెదెప్పబడిన జె సి పెంచలయ్యకుగాని వారికుమారులకుగాని మరియితరులకుగాని చేసినచో ఆక్రయవిక్రయములు చెల్లనేరవని యిందుమూలముగా యావన్మందికి తెలుపడమైనది.

Ch. రామకృష్ణారెడ్డి



# నెల్లూరుముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

అందిన తర్వాత ఇవ్వబోతాడు. మానవతా ధర్మంతో, అందరికంటే ముందుగా స్పందించి సహాయమందజేసిన ఆ సోదర త్రయానికి మా అభినందనలు.

### 10 తరగతి ఫలితాలు

10 వ తరగతి పరీక్షా ఫలితాంలో అందినంత వరకు దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్లలోనివి ఫస్ట్‌క్లాసులు.

నెల్లూరు

| | హాజరైన వారు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| సెంట్ జాన్స్ | 83 | 83(83) | 100 |
| విశ్వభారతి | 29 | 28(28) | 97 |
| స్వామిదాస్ | 130 | 117(94) | 90 |
| శారదా ఇం. మీడియం | 21 | 19(14) | 90 |
| వి.ఆర్ హైస్కూల్ | 300 | 165(69) | 52 |
| ఇతర స్కూళ్ళు | | | |
| పల్లిపాడు గురుకులం | 61 | 61(43) | 100 |
| కనుమూరు | 20 | 13 | 60 |
| కనుపర్తిపాడు | 28 | 14(5) | 50 |
| సర్వేపల్లి | 88 | 44(10) | 50 |

### కొత్త డి.ఇ

నెల్లూరు విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్‌గా శ్రీ రామకృష్ణారెడ్డి నియమితులైనారు మదనపల్లెలో వుండినారాయన. అక్కడ నుండి పంపించవద్దని ఒత్తూడు ఎమ్మెల్యేలు, తమకు కావాలని నెల్లూరు ఎమ్మెల్యేలు - హైదరాబాద్‌లో పెద్ద టగ్ అఫ్ వార్ జరిగినట్లుంది. అధికారిగా రామకృష్ణారెడ్డి సర్వజన ప్రశంసలకు ఇంతకంటే నిదర్శనం ఎందుకు?

పాత డి.ఇ రంగనాధంగారుకూడా నెల్లూరులో అందరి అభిమానాన్నీ పొందారు. విజాయితీ, నిర్మొగమాటం, వెన్నెల రంగనాథంగారిని ప్రజలలో మంచిపేరు తెచ్చాయి.

పాత, కొత్త డి.ఇ లిద్దరికీ మా అభినందనలు

### ఇడిమేపల్లి కాల్పులు ఏది నిజం?

ఇడిమేపల్లి కాల్పులపై అనం సోదరులిద్దరూ ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఎమ్మెల్యే సి వి. శేషారెడ్డిపై పలునిందలు వేశారు శేషారెడ్డిగారు మరొక ప్రెస్‌మీట్ పెట్టి తనకు అన్నెం పున్నెం తెలియదని చెప్పారు ఇద్దరిలో ఎవరుచెప్పేదినిజమో ఆ గ్రామస్తులకు తెలుసుంది అయితే అనంవారు ఆరోపించినట్లు కాల్పులకు ముందురోజురాత్రి గ్రామంలోకి వెళ్లింది సి వి. శేషారెడ్డి కాదన్నది మా అభిప్రాయం.

పోలీసుల ప్రవర్తనే ఈ దుర్ఘటనకు ప్రేరణ అన్నది అందరూ ఒప్పుకొని తీరవలసిన నిజం. కొట్లాటలకు వారం పదిరోజుల ముందు అదే గ్రామంలో వెంకటాచలం కానిస్టేబిల్ ఒకరిని గ్రామంలో కొట్టారట; కాని దర్యాప్తు చేసేటట; అంతకుముందు ఒక ఎస్ ఐ నిరూడా అవమానించారట. కాని దొంగకు తేలుకుట్టినట్లు నట్టుకున్నారట ఈ సంఘటనలు గ్రామంలో పోలీసుల పట్ల ద్వేషభావం ఏర్పరచినట్లున్నాయి. ఆ ఎగరాశితోనే, పోలీసులు తుపాకులు ఎక్కుపెట్టినా వారు వద్దని చెప్పుతున్నది ఒక వాదన.

కాల్పుల తర్వాతకూడా, గ్రామంలో పోలీసులపైదాడిజరిగింది. అనవాళ్ళకూడా గాజులుపైకిసిరేశారట అయితే అప్పటికి గ్రామస్తులకు రక్షణవాని పోలీసులు చంపినట్లు తెలియదట. అలసిపోయి మరింత

ప్రాణం జరిగివుండేదంటారు.

పోలీసులు, గ్రామస్తులందరి సున్నితమైన విషయాలలోకూడా అసంబద్ధంగా వ్యవహరించడం ఆ కాలకు పరువా ప్రతిష్ఠా?

### లయన్స్ కంటిచికిత్స

నెల్లూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేపు 19 తేదీ స్టోన్ హౌస్ పేట ఆర్ ఎస్ ఆర్ హైస్కూలులో ఉచిత కంటి చికిత్సా శిబిరం జరుగుతుంది. డాక్టర్ సైదారావు, డాక్టర్ కృష్ణారెడ్డి ఆపరేషన్లు చేస్తారు. రోగులు ఈ అవకాశాన్ని ఉపయోగపెట్టుకోవాలని లయన్స్ అధ్యక్షులు డాక్టర్ సత్యనాథ్ కోరుతున్నారు.

### ఎ. సి. బి. వలలో రిజిష్ట్రాఫీసు చేప

నెల్లూరుజిల్లా రిజిష్ట్రార్ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ ఎ. రఘుపతిని ఎ సి బి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. అదే ఆఫీసులో సబ్ రిజిష్ట్రార్‌గా వున్న శ్రీ పి. యానాదయ్య కాపసుకరది ఇట ఇరను. ఒక అసోసియేషన్ రిజిస్ట్రేషన్ విషయమై ఏడాది పైనుంచి ఆఫీసుచుట్టు తిరిగి తిరిగి అలసిపోయిన బాలాయపల్లె గ్రామస్తులు ఎ సి బి కి ఫిర్యాదు చేయడంతో వారు అడిగిన 150 రూపాయలు లంచం ఇప్పించి, పట్టుకున్నారు.

నెల్లూరు రిజిష్ట్రార్ ఆఫీసు ఉద్యోగులపాలిట బంగారుగనిగా వుంది. అందిపోల్ల కంటే రాపబంగా పీడు పొరలను దోచుకుంటున్నారు ఈ రాలూపంలో ఈఆఫీసులోని ఉద్యోగులందరికీ లిసి రోజు ఆధమ పక్షం 10 వేల రూపాయల ఆదాయం వస్తున్నదట పైనుంచి క్రిందదాకా కక్కిపోయిన ఈ కార్యాలయంలో ఒక ఉద్యోగిని అరెస్టుచేసిన దమాత్రాన ఆగేదేమీలేదు మొత్తం సిబ్బందిని బదిలీచేసిపారేయడం బాగుంటుంది.

### మరణం

జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు; పెద్దమనిషిగా, మంచివ్యక్తిగా కోవూరు తాలూకా అందరి అభిమానపాత్రుడైనవ్యక్తి. అంతేకాక విజాయితీ, నిష్కల్మషత్వం కల్గిన రాజకీయవాది, వరుగుపాడు సర్పంచ్ శ్రీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డి 8 తేది హైదరాబాదులో హృద్రోగంతో కన్నుమూశారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు. భార్య, ముగ్గురు కుమారులున్నారు

రామచంద్రారెడ్డిగారు ఈతరం రాజకీయాలలో రాణించలేకపోయారు సహృదయుడు; వ్యక్తిత్వం అన్నవాడికి అభావం ఆయన కుటుంబానికి మా సానుభూతి

### నీటిమట్టం

| | |
|---|---|
| నడిగడ్డ ఆనకట్టయందు | 20 8 అ |
| సర్వేపల్లి ,, | 9.0 అ. |
| నెల్లూరు చెరువు | 15.7 అ. |

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకు | |
| 9872 (పాతవి) పుట్టి | 2000.00 |
| ,, (కొత్తవి) 1600 నుండి | 1800.00 |
| 9874 (పాతవి) | 2000.00 |
| ఐ ఆర్ 20 (కొత్తవి) | 1600.00 |
| ఐ ఆర్ 64 ,, | 1750.00 |
| మొలగొలుకు బియ్యం 10 కి. | |
| 260 నుండి | 280.00 |
| బంగారు సవర (8 గ్రా.) | 2600.00 |
| వెండి (10 గ్రా.) | 70.00 |

★

"వేదాన్ని"లో సిల్క్ స్మిత

# నవ్వులపాలుకాని నవ్వుల చిత్రం
# మామా అల్లుడు

"దాసరి సినిచిత్ర" సంస్థపేరిట దాసరి నారాయణరావు "మామ అల్లుడు" చిత్రం నిర్మించారు. మామయ్యగా దాసరి నారాయణరావే నటించారు. [illegible] కథ, మాటలు, పాటలు, స్క్రీన్ ప్లే తానే రాస్తూ దర్శకత్వం వహిస్తూ [illegible] ఏదో ఒక పాత్రలో నటిస్తూ తన ప్రజ్ఞాపాటవాలు బహుముఖంగా ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తు దేవారు. [illegible] ఈ చిత్రానికి నిర్మాతగాను మామ పాత్రలో నటుడుగాను నియమించ [illegible] పోయారు తన స్వంతానికి [illegible] దర్శకత్వ బాధ్యతలైనా చేపట్టకపోవడం [illegible] దాసరి దర్శకత్వంలో విడుదలైన బడా పెద్దహీరో

## చిత్ర సమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

అన్న చిత్రాలుగూడా దర్శిరం గొట్టక పోయాయి. ఈ ఓటమి కసచిత్రం చవిచూడనివ్వదని ఈ చిత్రం దర్శకత్వంలో వెయ్యిదూర్చినట్లులేదు అందుకే ఈచిత్రానికి మంచికళపట్టిందని చెప్పాలి.

ఈ చిత్రానికి సంబంధించిన రచన కాశీవిశ్వనాథ్ కు అప్పజెప్పారు. స్క్రీన్ ప్లే, దర్శకత్వం రేలంగి నరసింహారావు బాధ్యతలమీద వుంచారు

రాజేంద్రప్రసాద్, రేలంగి నరసింహారావు ఎక్కడుంటే అక్కడ హాస్యం వున్నట్లే లెక్క. కన దాసరి నారాయణరావుదీ హాస్యపోషణే. అల్లు రామలింగయ్య, వేలు, నగేష్, మాడా, చేసేది [illegible] వీరంతా హాస్యానికి పెట్టింది పేరు. వీరందరి కూడికతో తయారైన చిత్రం పదిమందినీ ఆనందపరచే హాస్య చిత్రం కాకుండా ఎలా వుంటుంది. నవ్వులపాలు కాకుండా బాగా నవ్వుకునేట్టు హాస్యాన్ని కట్టుదిట్టం చేశారు దర్శకుడు. పసందైన హాస్యానికి తోడు సరసమైన కథ వుంటే బంగారానికి సువాసన అబ్బినట్టుగా వుంటుంది. కాని ఆ అదృష్టాన్ని సాధించే నిర్మాతలు, దర్శకులు ఎక్కడా కనిపించరే!

ఈ చిత్రంలో [illegible] పాటలేరు. హాస్యం పుట్టించే పాత్రలు, దృశ్యాలు, మాటలు వున్నాయి. అవే ఈ చిత్రం [illegible] అయ్యాయి.

ఒక కుటుంబంలో మామ, అల్లుడు అత్త, ఆమె కూతురు రకరకాల మనస్తత్వాలతో జీవిస్తూ ఉంటారు. మామ (దాసరి) [illegible] బాగా ఎదిగినవాడు. అను భవాలతో జీవితంలో బాగా ఎదిగినవాడు. అల్లుడు (రాజేంద్రప్రసాద్) [illegible] నమ్మి, అదృష్టంగా [illegible] వాడు. అత్త (జయచిత్ర) భర్తను అదుపులో వుంచుకోవాలనే మనస్తత్వంగల మనిషి. ఈ మార్గంలో కొన్నిసూత్రాలు తయారుచేసి "భర్తను దారికితెచ్చుకోవడమెలా" అన్న పుస్తకంరాసి ఆ పుస్తకాన్ని భర్తకిచ్చి అందులోని సూత్రాలు పాటింపమంటుంది. అమ్మ మాట వినని [illegible] (వాణీ జయరాం). ఈ పాత్రం [illegible] ఈ పాత్రలు కల్పించిన సన్నివేశాల్లో హాస్యం బాగా పండింది.

హాస్యచిత్రం అవగానే రాజేంద్రప్రసాద్ హీరోగా [illegible] తయారౌతున్నారు. అయినా ప్రతిచిత్రంలోనూ వెగటువెయ్యకుండా [illegible] పోతున్నారు. ఇందులోనూ లలిత శృంగార హాస్యరసభావంతో బాగానే నటన అందించారు. దాసరి, మామ పాత్రకు బాగా అతికిపోయారు. మిగతా హాస్యనటులంతా కూడా ప్రేక్షకులను బాగా నవ్వించారు.

# చెలికత్తె వేషం వేసినా
# సినిమా తారగా సన్మానం!

హైదరాబాద్, రాజమండ్రి, విశాఖపట్టణం, [illegible] వగైరా చోట్ల ఇటీవల చాలా మందికి సన్మానాలు జరిగాయి. చెలికత్తె లాంటి వేషాలు వేసే [illegible] సుందరి అనే జూనియర్ ఆర్టిస్టుకు ఇటీవల ఒకనగరంలో [illegible] జరిగిన సన్మానానికి మునిసిపల్ కమీషనర్ అధ్యక్షత వహించారు. పోలీసు ఉన్నతాధికారులు, ప్రభుత్వోన్నతోద్యోగులు పుష్పగుచ్ఛాలు [illegible] సంలంకరించారు. [illegible] సినిమాలో [illegible] కనిపించినా [illegible] పిలిపించి, బ్రహ్మరథం పట్టడంలో మన వాళ్లు ఒకరికిమించి మరొకరు పోటీపడడం [illegible]. [illegible] ఆతారకు [illegible] అతిఖరీదైన చీరను కానుకగా, మరో వ్యాపారి ఉంగరాన్ని బహూకరించారట. ఆతారకు రానుపోను ఫస్టుక్లాస్ టిక్కెట్లు! తీరాచూస్తే అంతటి సన్మానానికి [illegible] మద్రాసులో [illegible] చేయబడింది.

ఇతర రాష్ట్రాలలో అర్హులైనవారికే సన్మానాలు జరుగుతాయి. తారలకూడా ప్రజోపయోగమైన కార్యక్రమాలకు మాత్రమే [illegible] ఇటీవల ఇలా మద్రాసులో సామూహిక వివాహాలు జరిగాయి. కొందరు తమిళ తారలు వధూవరులకు మంగళసూత్రాలు, ఉంగరాలు, చీరపుసెమ్మెలు, వంటపాత్రలు, స్టవ్ వగైరా సామగ్రిని బహూకరించారు. మన రాష్ట్రంలోమాత్రం సన్మానాలకు అర్హత, అవసరం రెండూ వుండవు. [illegible] అంతే; సన్మానాలుచేసే వారి పోటీలు అవే!

## మద్రాసు సినిమా వార్తలు

గుండు చందర్

ఇటీవల నటుడు విజయచందర్ గుండుతో కనిపిస్తున్నాడు. ఏదైనా చిత్రంలో వేషంకోసం అలా గుండు చేయించుకున్నారా అని అడిగితే, "అదేం కాదు; ఇదొక దీక్ష. రాజీవ్ గాంధి కేంద్రంలో అధికారంలోకి వచ్చేవరకు నేనిలా గుండుతోనే ఉంటానని శపథం చేశాను" అన్నారు. ఆయన త్వరలోనే ఇదివరకటిలా క్రాపుతో కనిపిస్తారని ఆశిద్దాం.

### ప్రమీల ప్రెస్ మీట్

అభిరికి కొత్త తారలు కూడా ప్రెస్ మీట్లు ఏర్పాటు చేయడం మొదలెట్టారు. ఎవరో ఒక జర్నలిస్టునిపట్టుకుని, అతనిద్వారా అందుబాటులో ఉన్న నలుగురైదుగురు దినపత్రికల రిపోర్టర్లను పిలిపించి, వాళ్ళకు కాఫీపోసి, "నాకు తెలుగు చిత్రాలంటే ఇష్టం. ఎలాంటి పాత్రలైనా వేస్తాను," అని ప్రకటనలు చేయడం మామూలైపోయింది. అలాంటి తార ప్రమీల. ఈమె వయసు 82. ఆమె పాత్రలను ధరించే తెలుగు నటీమణులు ఎందరో

—తరువాత 10 వ పేజీలో

# సన్యాసికీ తెలుగు
# సినిమా తీయాలనేమోజు!

కర్నాటక రాష్ట్రంలో ఓ మూల చిన్న ఆశ్రమం నిర్మించుకొని, భక్తాదుల సేవ పొందుతున్న ఓ సన్యాసికి కొంత డబ్బు చేరిందేమో.దాన్ని ఖర్చుపెట్టుకోవాలనే ఆశతో తెలుగు సినిమా తీయాలనే తలంపుతో ఉన్నాడు. ఈవిషయమై ఆయన మేనేజర్ అనిచెప్పబడే ఒకాయన మద్రాసుకు వచ్చారు [illegible] ప్రొడక్షన్ మేనేజర్లను [illegible] ఆ తరువాత [illegible] పార్టీలు కూడా ఇచ్చారట [illegible] ఈయన [illegible] చూపడమే [illegible] ఒక తెలుగు [illegible] దీన్నిబట్టి తెలుస్తుంది ప్రస్తుతం తెలుగు సినిమారంగం [illegible] ఇన్ని [illegible] సన్యాసికి సినిమారంగం మీద [illegible] ప్రత్యేకించి తెలుగులోనే సినిమా తీయాలను కున్నాడంటే [illegible] సినిమాలు [illegible] నిర్మించవచ్చునని [illegible] [illegible]

# శివారెడ్డి పద్యాలు

ప్రభుత్వ ప్రాణం

[illegible]

బుద్ధ విగ్రహం

[illegible]

[illegible]

తుఫాను వంటలో

[illegible]

## జిల్లావార్తలు

(4 వ పేజి కొరవ)

[illegible]

... కార్యాలు జరగగానే వారిని అన్న ప్రతి పవిత్రంటే కనీసం ఒకరైనా ప్రతిని వుండేవారని గ్రామస్థులంటున్నారు.

ఈ పరిస్థితులలో రాజకీయాలు సుగ ... పోలీసులు మార్గం ... తొందరపడ్డట్టున్నారు, ఎస్ పి గారు ... రక్షించాలనే రోంజితోగాక, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపితే, నిజాలు బయటపడతాయి.

### వింజమూరు తమలపాకు- ఎమ్మెల్యే రాయబారం:

గత నవంబరు తుఫానుకు వింజమూరులో దెబ్బతిన్న తమలపాకుతోటలు, వరికంకి పాదులో ధ్వంసమైపోయిన చీనీ, మామిడితోటలకు అతిత్వరలో నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీ మాదాల జానకిరాం తెలియజేస్తున్నారు. ఆయనవిలేఖల ఈ విషయమై వ్యవసాయ మంత్రి శ్రీ ఎల్. జనార్దనరెడ్డి దగ్గరకు ఒక ప్రతినిధివర్గాన్ని తీసుకపోయారు. మంత్రిగారు, అతిత్వరలో ఒక కమిటీ ఆ గ్రామాలను సందర్శించి, నష్టం లెక్కగట్టి ఇస్తుందని చెప్పారట. ఈ ప్రతినిధి వర్గంలో వింజమూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. ఓబులరెడ్డి, శ్రీ వై. రామచంద్రారెడ్డి తదితరులున్నారు.

### పెంచలకోన బ్రహ్మోత్సవాలు ఆర్టీసీ మేనేజర్‌కు ప్రశంస

పెంచలకోన తిరునాళ్ళు తుఫాను తీవ్రతతో తప్పుగా జరిగిపోయింది. తిరునాళ్ళ సమయానికి వాన, గాలి తీవ్రతంగా వుండడంవల్ల బయటి ప్రాంతాలవారు రాలేకపోయారు. అంగళ్ళవారికి మరీ జాలివేయాల్సిన దుస్థితి. తెచ్చిన వస్తువులు తెచ్చినట్లే వెనక్కు తీసుకపోయారట.

తిరునాళ్ళకు వచ్చి ఎటూ పోలేక చిక్కుకపోయిన యాత్రికులను రాపూరు ఆర్. టి. సి. డిపో మేనేజర్ శ్రీ గంగాధరం ఎంతో సదరణాగాయని, క్షేమంగా గమ్యం చేర్పించారు. ... గంగాధరంగారు ... తన డిపోనుండి ... అందరినీ ... ఆశ్రయం కల్పించి, ఆహారం పెట్టించి పంపారు. ఈ ... యాత్రికులు ఆయనకు కృతజ్ఞతలు ... మరి కొందరు యాత్రికులకు ఎం ఆర్ ఓ శ్రీ సుబ్బయ్య, ఎం డి ఓ శ్రీ రాజరత్నం, మండలాధ్యక్షుడు శ్రీ పి. చంద్రశేఖర రెడ్డిలు వసతి చూపించి, అన్నం పెట్టించి పంపారు. వీరికి, పెంచలకోన దేవాలయం కమిటీ అధ్యక్షుడు శ్రీ ... చంద్రశేఖరరెడ్డికి థ్యాంక్స్ చెపుతున్నారు శ్రీ దాసం అంకయ్యగౌడ్.

### కావలిలో వినియోగదారుల సదస్సు

కావలి లయన్స్‌క్లబ్, జిల్లా వినియోగదారుల ఫోరం కలిసి సంయుక్తంగా మొన్న 29 తేది మున్సిఫ్ కోర్టు ఆవరణలో వినియోగదారుల సదస్సు జరిపాయి. రాష్ట్ర వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ప్రజలలోని అవిద్య, అజ్ఞానంవల్ల వ్యాపారులు వారిని ప్రతి చోటా మోసగిస్తున్నారని; వినియోగదారుల ఫోరంద్వారా పొందగల్గే ఉచిత సహాయం విషయమై స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. వ్యాపారులేకాక, అధికారులు ఉద్యోగులు తమకు నష్టం కల్గించినా రిడ్రెసల్ ఫోరంకు ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారాయన.

జిల్లా జడ్జి శ్రీ ఎస్ జయరామరెడ్డి, అడిషనల్ జడ్జి శ్రీ ఎల్ రామసుబ్బారెడ్డి, అడిషనల్ ఎస్ పి శ్రీ ... రావు డి పి ఆర్ ఓ శ్రీ ఎం రామమూర్తి, డాక్టర్ పి వి శాస్త్రి శ్రీ ... మనోహరరావు ప్రభృతులు మాట్లాడారు.

ఈ సభావేదిక పైనే జిల్లాజడ్జిగా ... శ్రీ ఎస్. జయరామరెడ్డిని కావలి న్యాయవాదసంఘం ఘనంగా సత్కరించింది. శ్రీ ... రావు జయరామరెడ్డిని శాలువతో సన్మానించారు. శ్రీ ఎం వి నారాయణ సన్మానపత్రం చదివారు. సంఘం కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి వందనాలు చెప్పారు. ★

### ముహూర్తములు

16 తేది సప్తమి బుధవారం రాత్రి 9.18 గంటలకు ధనుర్లగ్నమున వివాహమునకు శుభముహూర్తం.

### నిజకర్తరి

11 తేది శుక్రవారం నుండి నిజకర్తరి గృహనిర్మాణాది పనులు చేయరాదు.

### మేనెల తిథులు

వైశాఖమాసం.

12 శని తదియ పూర్తిగ
13 ఆది చతుర్థి పూర్తిగ
14 సోమ చతుర్థి ఉ 6.55 గం. వ.
15 మంగళ పంచమి ఉ 7.50 గం వ
16 బుధ షష్ఠి ఉ 8.16 గం వ
17 గురు సప్తమి ఉ 8.10 గం వ
18 శుక్ర అష్టమి ఉ 7.36 గం వ.

-స్వయంపాకుల శ్రీనివాసులు సెం ఎ.



నిప్పో అధినేత వి. ఓబుల్‌రెడ్డిగారి కుమార్తె రోహిణి, హైదరాబాదు ఇ. వి. రామిరెడ్డి కుమారుడు శరత్; వీరి వివాహం 8 తేది మద్రాసు విజయశేషమహల్‌లో అత్యంత వైభవంగా జరిగింది.

# తప్పిన తుఫాన్

(4వ పేజీ తరువాత)

మే 9న జరిగిన వినాశనం మరొకసారి పునరావృతమౌతుందనే భీతి కల్గింది. అయితే తుఫాన్ నెల్లూరుతీరం తాకకుండా దూరంనుండే దాటుకోవడంవల్ల ప్రమాదమేమీ జరగలేదు. అధికారులు మాత్రం ప్రాణాలు పిడికిట్లో పెట్టుకొని వణికారు. 8 తేది ఉదయంనుంచి 9 తేది రాత్రి వరకి చెప్పుకోదగినంతలేదుగాని, పంటలు మాత్రం తీవ్రంగా దెబ్బతిన్నాయి. చాలామంది రైతులు వడ్లరేటు మందగించడంతో కుప్పలు నూర్చకుండా కయ్యల్లోనే వేసి వుంచారు. నాలుగురోజులు విడవకుండా వర్షంపడడం, వెల్లువ రగలడంతో అవి నీటిపాలైనాయి. మొలకొత్తు నీళ్ళలో



ఓబుల్‌రెడ్డిగారి కుమార్తె వివాహానికి విచ్చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి, గవర్నర్ అలెగ్జాండర్, పాండిచ్చేరి ముఖ్యమంత్రి రామచంద్రన్‌లు; ప్రక్కన ఓబులరెడ్డి

పట్నంలో తీరందాటిందన్నవార్తవిన్నంత వరకు కలెక్టరు శ్రీ కె రాజు కుర్చీలోనే కాపురం పెట్టేశారు. దాసు తిండి నిద్ర మర్చిపోయి పనిచేయమేకాకుండా, మొత్తం సిబ్బందిచేతకూడా అట్లే చేయించారు.

తుఫాన్‌వల్ల ప్రాణనష్టం, ఆస్తినష్టం లేటున్న కుప్పలు కొట్టుకుపోవడాలాకాలో కన్పించాయి. ఇందుకూరుపేట తాలూకాలో అరటితోటలకు ఎక్కువనష్టం జరిగింది. చెట్టున్నది మిగలకుండా కత్తితో పెట్టి నరికినట్లు తలలు దించివేశాయవి. గెలవేసిన చెట్లుసైతం నేలకు తలదించితే ఆ రైతు

కను పెంట దగ్గిర నుండుతుందో ఏదా తేర పెరకుకూడా నీటమునిగి పాడైపోయింది.

మామిడి తోటలమీద పెద్దగా ప్రభావం లేదు. రాలిపోయినవన్నీ పూత, పిందెలు రాలి క్రిందపడ్డాయి. మామిడికాయలంటేనే మంచి సీజన్. ఏడాదిపొడుగునా కనిపెట్టుకొని, మదుపులతో పెంచినచెట్లు ఫలించే వచ్చేసరికి దెబ్బతిన్నం దరకుండా పోయాయి.

ఇక, సూళ్ళూరుపేట ప్రాంతంలో ఇప్పుడు కోతలు, వడ్లు వున్నాయట. అవన్నీ వెల్లువకు తప్ప తడిసినాక్కాడినాయి. జిల్లాలో ముందుగు వేసివుండిన 1444, దానివంటి వరిరకాలు చిగురు పొట్ట దశలోవున్నాయి. అవి తరక తేలిపోయే ప్రమాదంవుంది. మొత్తంమీద రైతుకు తెలియని నష్టం. గుడ్డకు వ్రద్దుచట్టే నొప్పి తగలకుండా కీళ్ళు విరగ్గొట్టిపోయింది తుఫాన్ మహాతల్లి.

ఈసారి అదృష్టం-పూరిళ్ళకు ప్రమాదం వాటిల్లకపోవడం. ఎక్కడో కొన్ని ఇళ్ళపైన రాటాకు ఎగరడంతప్ప, గుడిసెలు నేలమట్టంకాలేదు. తుఫాన్ పోగానే డబ్బు పంపకానికి అధికారులు గ్రామానికి వస్తారని ఆశపడిన పేదలు-కలెక్టర్‌తోసహా అందరూ కృష్ణజిల్లాకు తరలివెళ్ళిపోయారని తెలియడంతో నిరాశపడి, తొలగిన రాటాకును తమకుతామే సరిచేసుకున్నారు.

తుఫాన్‌వల్ల పల్లెల్లో కంటే టౌన్లలో ఈసారి పౌరజీవనం స్తంభించిపోయింది. సోమవారం రాత్రినుండే కరెంటు సరఫరా నిల్పేశారు. బుధవారం రాత్రివరకు టౌనంతా గాఢాంధకారం. తుఫాన్ గాలికి స్తంభాలు, తీగలు ధ్వంసమౌతాయని భయపడి ముందు జాగ్రత్తతో నిల్పేసినట్లున్నారు. కరెంటు లేకపోవడంతో నీళ్ళు రాలేదు; ఇళ్ళలో మోటార్లమీద ఆధారపడినవారికి బొట్టునీరు దొరకలేదు. పాలు రాలేదు. డైరీ సరఫరాకూడా పరిమితంగా జరిగింది. మంగళ, బుధవారాలలో బంకులుకూడా మూతవేసి పారేశారు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా, బంద్ జరుగుతున్నట్లుండింది. ★



## ప్రకటన

ఆర్. ఒ. సి. నం. 64/90 తే 9-5-90 ది

నెల్లూరు బిట్-1 (కొత్తూరు) గ్రామ పంచాయతి రేడియో రూము నుండి E. C. T. V. (కలర్) స్పెషాలిస్టు కంపెనీ మోడల్ నెం. 2072, సీరియల్ నెం. 8062076 మరియు జ్యోతి కంపెనీ స్టెబిలైజరుతోసహా 8-5-90 తేది రాత్రి 12 గంటల పైబడి దొంగలింపబడినది. సదరు విషయము గురించి రూరల్ పోలీసు స్టేషను- నెల్లూరు వారికి రిపోర్టు చేయబడి వున్నది. కనుక టి. వి. సెట్టును అమ్మిట కొనుగోలుచేయుట నేరము.

సదరువిషయముచూకీ దిగువ అడ్రసు వారికితెలియజేసిన తగువిధముగా బహూకరించబడును.

ఎ. శేషబ్రహ్మేంద్రరావు
కార్యనిర్వహణాధికారి,
నెల్లూరు బిట్-1 (కొత్తూరు)



ఆర్. ఒ. సి. నం. 19078/89-ఎ-1 — 7-5-9. తేది

నెల్లూరు మునిసిపాలిటీవారి ప్రకటన

## వేలము నోటీసు

ఇందువలన యావన్మందికి తెలియజేయడమేమనగా, నెల్లూరు పురపాలక సంఘమువారి యీ క్రింది వివరించిన మార్కెట్టు 1990-91 వ సం. మున్సిపల్ సేల్ నోటిఫికేషన్‌లో పొందుపరచిన రేట్లుప్రకారము ఫీజు వసూలు చేయు హక్కును మున్సిపల్ కార్యాలయమునద్ద తేది 25-5-1990 శుక్రవారం ఉదయం 10-30 గంటలకు పబ్లిక్ వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు మండలం రెవిన్యూ అధికారిని తగ్గని హోదాగలిగినవారిచే పొందిన సాల్వెన్సీ సర్టిఫికేటుగాని, నెల్లూరు మున్సిపల్ కమీషనరు గారిచే యివ్వబడిన సాల్వెన్సీ సర్టిఫికేటు, సబ్ రిజిస్ట్రారుగారి నుండి సదరు ఆస్తిని పన్నెండు సంవత్సరముల యీకంబరెన్సు సర్టిఫికేటును మరియు సదరు ఆస్తి దస్తావేజులను తేది 28-5-90 లోగా దాఖలు చేసుకొనవలయును. ఆపై వచ్చువాటిని పరిశీలించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| మార్కెట్టు వివరములు | కాలపరిమితి | డిపాజిట్టు | సాల్వెన్సీ |
| --- | --- | --- | --- |
| కూరగాయల మార్కెట్టు స్టోన్‌హౌస్‌పేట. | 1-6-90 నుండి 31-3-91 వరకు | రు.1500/- | రు.30000/- |

-యస్. ఎ. నబ్తార్
కమీషనరు

## నెల్లూరీయులే సైనికులు

(మొదటి పేజీ తరువాయి)

[illegible]

## దెయ్యాలసీమ

(మొదటిపేజీ తరువాయి)

[illegible]

*

[illegible]

★

## సినిమా

(7వ పేజీ తరువాయి)

[illegible] "నేను తల్లిపాత్రలను వేయుటానికైనా సిద్ధమే." అంటూ [illegible] సినిమా వార పత్రికల రిపోర్టర్లా! మీకు జోహార్లు!

### పాపం! వేనవి విడిది లేదు

[illegible]

[illegible]

### కె.ఆర్. విజయ నగల చోరుని ఖైదు

గత ఏప్రిల్ 29న నటి కె. ఆర్. విజయ గృహంలో ప్రవేశించి, సుమారు 30 లక్షల రూపాయల విమ్మతు చేసే నగలను దొంగిలించిన మోహన్ అనే [illegible] మద్రాసు పోలీసులు చాలాకాలంగా గాలిస్తూవచ్చారు. మద్రాసు నగరంలోని అంబేద్కర్ నగర్‌లో [illegible]







Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore